సహజ వనరులు

నీరు:

1. భూగోళంపై నీటి పరిమాణం?
జ. మూడు వంతులు(1/3)

2. ఎడారి ప్రాంతాల్లో నీరు లభించే ప్రాంతాలు ?
జ. ఒయాసిస్‌లు

3. మన అవసరాలకు నీరు ఎక్కడి నుంచి లభిస్తుంది ?
జ. స్థానిక నీటివనరులు

4. భూమ్మీద ఎక్కువ నీరు లభించేది ?
జ. సముద్రాల్లో

5. మున్సిపాలిటీ నుంచి సరఫరా అయే నీటికి దేనిని కలుపుతారు?
జ. క్లోరిన్

6. క్లోరిన్‌ను మంచినీటికి కలిపి సూక్ష్మజీవులను నాశనం చేసే ప్రక్రియ?
జ. క్లోరినేషన్

7. మంచినీటిలో సూర్యరశ్మితో సూక్ష్మజీవులను చంపే ప్రక్రియ?
జ. ఎరేషన్

8. క్లోరినేషన్ సదుపాయంలేని గ్రామాల్లో నీటిని తాగటానికి ఉపయోగించే పద్ధతి?
జ. కాచి చల్లార్చడం

9. ప్రపంచం మొత్తం నీటిలో సముద్రంలో ఉన్న నీటి శాతం ?
జ. 97 శాతం

10. ఇంకుడు గుంట తయారీలో ఇటుక రాళ్ళముక్కలు,బొగ్గు, ఇసుకను ఉపయోగించడానికి కారణం ?

జ. దోమలను, బురదను అరికట్టడం

11. మనం ఉపయోగించుకునేందుకు అందుబాటులో ఉన్న నీటి శాతం ?

జ. 1 శాతం

12. నీటిని సార్వత్రిక ద్రావణి అని పిలవడానికి కారణం ?

జ. నీటికి ఎక్కువ పదార్థాలను కరిగించుకునే స్వభావం ఉంది

13. నీటి వనరులన్నింటికి ఆధారం ?

జ. వర్షం

14. ధృవాల వద్ద మంచురూపంలో ఉన్న నీరు ?

జ. 2 శాతం

15. తాగునీటిలో పాదరసం, అర్సెనిక్, సీసం వంటి రసాయనాల వల్ల మానవుడిలో తీవ్రమైన ప్రభావం ఏ వ్యవస్థపై ఉంటుంది?

జ. నాడీ వ్యవస్థ

16. ఎముకల ధృడత్వం కోల్పోయి వంకరగా అయ్యేటట్లు చేసే వ్యాధి ?

జ. ఫ్లోరోసిస్

17. తాగు నీటిలో ఎక్కువగా ఫ్లోరిన్ ఉండటం ద్వారా వచ్చే వ్యాధి ?

జ. ఫ్లోరోసిస్

18. O.R.S. పూర్తిపేరు ?

జ. ఓరల్ రీ హైడ్రేషన్

19. ఓఆర్ఎస్ మిశ్రమాన్ని ఎవరికి ఇస్తారు?

జ. అతిసార వ్యాధి (డయేరియా) వచ్చిన వారికి

20. చేపలు పెంచే ఎక్వేరియాలలో దోమల గుడ్లను తినడానికి పెంచాల్సిన చేపలు ?

జ. గంబూసియా చేపలు

21. డి.ఆర్.ఎస్ కు బదులుగా ఉపయోగించాల్సిన ద్రవం ?

జ. కాచిన నీటిలో పంచదార, ఉప్పు, తినేసోడా కలిపిన ద్రవం

22. సూక్ష్మజీవులను నశింపచేయడానికి వర్షాకాలంలో బావులలో, ట్యాంక్‌లలో కలిపే రసాయనం?

జ. పొటాషియం పర్మాంగనేట్ (బ్లీచింగ్ పౌడర్)

23. నీటిని మూడంచెలుగా శుభ్రపరిచే విధానం ?

జ. సాంప్రదాయక విధానం

24. మట్టి కలిసి ఉన్న నీటిని త్వరగా తేర్చడానికి కలపాల్సిన పదార్థం ?

జ. పటిక(చిల్లగింజల గంధం)

25. వాటర్ ఫిల్టర్‌లో ఉపయోగించే కాండిల్స్ ఏ పదార్థంతో చేస్తారు?

జ. సిరామిక్స్‌తో (పింగాణీ)

26. నీరు సరఫరా చేసే విధానంలో పటిక కలిపే దశ ?

జ. సెడిమెంటేషన్ ట్యాంక్‌లో

27. నీటిని వడపోసే దశలో ట్యాంక్‌లో ప్రత్యేకంగా తయారుచేసిన బొగ్గును వాడటానికి కారణం?

జ. బొగ్గు నీటిలోని దుర్వాసన, కాలుష్యకారకాలను గ్రహిస్తుంది

28. రక్షిత తాగునీరు అందుబాటులో లేనివారు నీటిని వడపోయడానికి ఉపయోగించే పద్ధతి ?

జ. అల్ట్రావైలెట్ వాటర్ ఫిల్టర్

29. సీసాలలో పెట్టి అమ్మే నీటిని శుభ్రపరిచే విధానం ?

జ. రివర్స్ అస్మాసిస్

30. బావుల్లో లభించే నీరు ఎక్కడి నుంచి వస్తుంది?

జ. ఊట ద్వారా

31. బావి తవ్వకుండానే ఊటనీరు నేల పొరల ద్వారా పైకి రావడాన్ని ఏమంటారు?

జ. స్ప్రింగ్ / బుగ్గ

32. స్వచ్ఛమైన నీటికి ఉదాహరణ ?

జ. వర్షం నీరు

33. తాగునీటిని శుభ్రపరచటానికి పల్లెల్లో వాడుతున్న ఖర్చులేని పద్ధతి ?

జ. మూడు కుండల పద్ధతి

34. నీటిని శుభ్రపరచడంలో దశలు ?

జ. 1. నిలవ చేయడం 2. శుభ్రపరచడం 3. సరఫరా చేయడం

35. వ్యవసాయంలో నీటి వృధా అరికట్టడానికి ఉపయోగించే పద్ధతి?

జ. బిందు సేద్యం, తుంపర సేద్యం

36. తక్కువ నీటితో పండే పంటలు ?

జ. సజ్జ, జొన్న, మొక్కజొన్న, పెసర, కంది, పత్తి

37. తక్కువ నీటి వసతిలో మెట్ట పంటలు పండించడానికి, భూగర్భంలో నీటి మట్టం పెరగడానికి ఉపయోగించే పద్ధతులు ?

జ. 1. పొలంలో నీటివాలుకు అడ్డంగా దున్నుట 2. ఇంకుడు గుంటలు 3. కాంటూర్ కట్టలు కట్టుట

38. నాగార్జున సాగర్ డ్యామ్ ఎడమ కాలువ నుంచి ఏ పద్ధతిలో వ్యవసాయానికి నీరందిస్తున్నారు ?

జ. లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి

39. తక్కువ నీటితో వరి పండించే పద్ధతి ?

జ. శ్రీ పద్ధతి

40. ఘన,ద్రవ, వాయు అనే మూడు స్థితుల్లో లభించే పదార్థం ?

జ. నీరు

41. నీరు నీటి ఆవిరిగా మారడాన్ని ఏమంటారు?

జ. బాష్పీభవనం

42. బాష్పీభవన రేటు అంటే ?

జ. నీరు ఓ సెకనులో ఆవిరిగా మారిన ద్రవ ఘనపరిమాణం

43. ద్రవాల బాష్పీభవన రేటు వేర్వేరు ద్రవాలకు, వేర్వేరు సమయాల్లో ?

జ. వేర్వేరుగా ఉంటుంది

44. నీటి ఆవిరి చల్లబడి నీరుగా మారటాన్ని ఏమంటారు?

జ. సాంద్రీకరణం

45. వర్షాలు పడటానికి మూల కారణం ?

జ. సాంద్రీకరణం

46. మంచు నీరుగా మారడం ?

జ. ద్రవీభవనం

47. మంచు ముక్కలకు ఉప్పును ఎందుకు కలుపుతారు?

జ. నీటి ఉష్ణాన్ని గ్రహించడానికి

48. హిమీకరణ మిశ్రమం అంటే ?

జ. మంచు ముక్కలకు ఉప్పు కలపగా ఏర్పడే మిశ్రమం

49. నీరు మంచుగా మారడానికి కావలసిన ఉష్ణోగ్రత ?

జ. 0^0 సెంటిగ్రేడు

50. మంచు ప్రదేశాల్లో ఆడే ఆట ?

జ. స్కేటింగ్

52. మన దేశంలో జూన్ నెల నుంచి సెప్టెంబర్ వరకు నమోదయ్యే వర్షపాతం ?

జ. 80 శాతం

53. మన రాష్ట్రంలో ఫ్లోరైడ్ నీరు ఎక్కువ ఉండే నివాస ప్రాంతాల సంఖ్య ?

జ. 3072

54. ఫ్లోరోసిస్ వ్యాధి లక్షణాలు ?

జ. 1. ఎముకల పెరుగుదలలో మార్పు
2. పళ్ళు పసుపుపచ్చగా మారును

55. అణుశక్తి ఉత్పాదక కేంద్రాల్లో వెలువడిన అణుఇంధన వ్యర్థాల వల్ల హాని కలుగకుండా ఉండటానికి ఏ జాగ్రత్తలు పాటించాలి?

జ. 1. వ్యర్థాలను నేలలో పాతిపెట్టడం
2. సముద్రంలో పడేయడం

56. అవసరానికి వినియోగించే భూగర్భజలం 40 శాతం మించకూడదు కాని మనం వాడుకుంటున్న భూగర్భ జలం శాతం?

జ. 58 శాతం

57. ఏటా రాష్ట్రంలో ఎండిపోతున్న బోరుబావులు ?

జ. 7-8 శాతం

58. మొక్కలు నీటి ఆవిరి విడుదల చేయడాన్ని ఏమని పిలుస్తారు ?

జ. బాష్పోత్సేకం

59. కిరోసిన్, నూనె, పెట్రోల్, నీరులలో ఎక్కువ బాష్పీభవనం ఉన్నది ?

జ. పెట్రోల్

60. భూగర్భంలో రాతి పొరలపై నిలువ ఉన్న నీటిని ఏమంటారు?

జ. నీటి ఫలకం

61. బాష్పీభవనాన్ని ప్రభావితం చేసే అంశాలు

జ. 1. వేడి, తడి, గాలి, ఉపరితలం

2. పరిసరాల పీడనం

62. తడిగా ఉన్న ప్రదేశం కంటే, పొడిగా ఉన్న ప్రదేశంలో, ఎక్కువ పీడనం కంటే తక్కువ పీడనం ఉన్న ప్రదేశంలో బాష్పీభవనం?

జ. తొందరగా జరుగుతుంది

63. నీటిలో ఏ బిందువు వద్దనైనా కలిగే పీడనం ఆ బిందువుపై ఉన్న దేనిపై ఆధారపడుతుంది

జ. నీటి ఎత్తుపై

64. పీడనం పెరిగే సందర్భాలు ?

జ. 1. నీటి ఎత్తు పెరిగినపుడు 2. లోతు ఎక్కువైనపుడు

65. నీటి ద్వారా విద్యుత్ పంపి ఆక్సిజన్, హైడ్రోజన్‌లుగా విడగొట్టడాన్ని ఏమంటారు?

జ. నీటి విద్యుత్ విశ్లేషణం

66. నీటి విద్యుద్వాహకత తక్కువ కాని విద్యుత్ సులభంగా ప్రసరించడానికి నీటికి కలపాల్సింది?

జ. ఉప్పు/ క్షారం

67. నీటిని ఏర్పరచడానికి హైడ్రోజన్, ఆక్సిజన్‌లు సంయోగం చెందే నిష్పత్తి ?

జ. నీటి సంఘటనం

68. నీటి ఘనపరిమాణాత్మక సంఘటనంలో హైడ్రోజన్, ఆక్సిజన్‌ల నిష్పత్తి ?

జ. 2:1

69. నీటిలో సబ్బు కరిగి వెంటనే నురగనిచ్చే జలం ?

జ. స్వాదు జలం

70. సబ్బు నీటిలో కరిగి నురగనివ్వక తెల్లని పిండివంటి అవక్షేపాన్నిచ్చే నీరు ?

జ. కఠిన జలం

71. కఠిన జలంలో సబ్బుతో తెల్లని అవక్షేపం ఏర్పడటానికి కారణం ?

జ. కఠిన జలంలో కరిగిఉన్న లవణానికి, సబ్బు లవణంలోని సోడియం స్టియరేట్‌తో ఉభయ వియోగం జరుగును.

72. నీటికి తాత్కాలిక కఠినత్వం ఉండటానికి కారణం ?

జ. నీటిలో Ca, Mg బై కార్బొనేట్‌లు ఉండడం

73. నీటికి ఉన్న తాత్కాలిక కఠినత్వాన్ని తొలగించడానికి తీసుకునే చర్యలేవి ?

జ. 1) వేడి చేయడం 2) తడిసున్నం కలపడం (క్లార్క్ విధానం)

74. నీటికి శాశ్వత కఠినత్వం ఉండటానికి కారణం ?

జ. Ca, Mg సల్ఫేట్‌లు, క్లోరైడ్‌లు

75. నీటికి తాత్కాలిక, శాశ్వత కఠినత్వాన్ని తొలగించడానికి కలపాల్సింది ?

జ. చాకలిసోడా (Na_2CO_3)

76. పెర్మ్యూటిట్ పద్ధతి, అయాన్‌ల మార్పిడి వంటి నవీన పద్ధతుల ద్వారా నీటికి ఉన్న ఏ కఠినత్వాన్ని తొలగించొచ్చు?

జ. శాశ్వత కఠినత్వం

77. సోడియం పెర్మ్యూటిట్ రసాయన సాంకేతికం ?

జ. $Na_2Al_2S_2O_8$

78. పెర్మ్యూటిట్ పద్ధతిలో, పాత్ర మొత్తం Ca, Mg పెర్మ్యూటిట్‌లతో నిండి సాధుజలం ఏర్పరచే ప్రక్రియ నెమ్మదించును. దీనిని నివారించడానికి చేయవల్సింది ?

జ. పాత్ర ద్వారా సోడియం క్లోరైడ్ ద్రావణం పంపాలి

79. నీటిశాశ్వత కఠినత్వం తొలగించే అయాన్‌మార్పిడి పద్ధతిలో కాటయాన్ ఎక్స్‌చేంబర్‌లో తీసుకోవాల్సిన పదార్థం ?

జ. జీరోకార్బ్

80. అయాన్ మార్పిడి పద్ధతిలో ఆనయాన్ ఎక్స్‌చేంబర్‌లో తీసుకోవాల్సిన పదార్థం ?

జ. డీ అసిటైట్

81. అయాన్ మార్పిడి పద్ధతి ద్వారా శాశ్వత కఠినత్వం తొలగించే సమయంలో రెండు ఎక్స్‌చేంబర్లలో H^+, OH^- అయాన్ సామర్థ్యాలను పెంచడానికి కలపాల్సింది ?

జ. హైడ్రోక్లోరికామ్లం, సోడియం కార్బొనేట్

82. ఆంధ్రప్రదేశ్‌లో ఎంతశాతం నేల సారం క్షీణించి బంజరు భూమిగా మారింది?

జ. 42 శాతం

83. ఓ బిందువు నుంచి మరో బిందువు వద్దకు ప్రవహించే పదార్థాన్ని ఏమంటారు?

జ. ప్రవాహి

84. ప్రవాహ ధర్మాన్ని కల్గి ఉండే పదార్థాలు ?

జ. ద్రవాలు, వాయువులు

85. వస్తువు గమనానికి ఉదాహరణ ?

జ. ఘన పదార్థం

86. ద్రవాల సాంద్రత స్థిర ఉష్ణోగ్రత వద్ద స్థిరం, దీని బాహ్యపీడనంతో ఏ విధంగా ఉంటుంది?

జ. ఎక్కువగా మారదు

87. తలానికి లంబంగా కలుగ చేసిన మొత్తం బలాన్ని ఏమంటారు ?

జ. ఒత్తిడి

88. ఒత్తిడికి C.G.S., M.K.S. పద్ధతుల్లో ప్రమాణాలు ?

జ. C.G.S. గ్రా. భా, డైన్‌లు

M.K.S. న్యూటన్‌లు, కి.గ్రా భారం

89. 1 గ్రా భారం ఎన్ని డైన్‌లకు సమానం ?

జ. 980 డైనుల

90. 1 కి.గ్రా భారానికి ఉన్న న్యూటన్ల సంఖ్య ?

జ. 9.8 N

91. ఓ వస్తువుపై పీడనం పనిచేస్తున్నదని ఎలా చెప్పవచ్చు?

జ. ఓ బిందువు వద్ద ప్రమాణ వైశాల్యం ఉన్న తలంపై ఒత్తిడి కలుగుతున్నపుడు

92. పీడనానికి C.G.S., M.K.S. పద్ధతుల్లో ప్రమాణాలు ?

జ. C.G.S. పద్ధతిలో – డైన్ / సెం.మీ^{2} (లేదా) గ్రా.భా / సెం.మీ^{2}

M.K.S. పద్ధతిలో – న్యూటన్/ మీ^{2} (లేదా) కి.గ్రా.భా/మీ^{2}

93. పాస్కల్ దేనికి ప్రమాణం ?

జ. పీడనం

94. ఓ పాత్రలో 500 గ్రా.భా. నీరు ఉంది. ఆ పాత్రలో నీటి ఆధార వైశాల్యం 100 సెం.మీ^{2} అయిన ఆ నీటి అడుగుతలంలో కలుజేసిన పీడనం ?

జ. $P = \frac{W}{A} = \frac{5\cancel{00}}{1\cancel{00}} = 5$ గ్రా.భా/సెం.మీ^{2}

95. నిశ్చలస్థితిలో ఉన్న ద్రవంపై ఓ బిందువు వద్ద పీడనం కలుగచేస్తే అది ద్రవంలోని అన్ని బిందువులకు అన్ని దిశలకు సమానంగా ఉంటుందని తెలియజేసే సూత్రం ?

జ. పాస్కల్ సూత్రం

96. పాస్కల్ సూత్రంపై ఆధారపడి పనిచేసేవి?

జ. హైడ్రాలిక్ యంత్రాలు (జలయంత్రాలు)

97. తక్కువ ఒత్తిడి కలుగజేసి ఎక్కువ ఒత్తిడిగా మార్చగల పాస్కల్ సూత్రంపై ఆధారపడి పనిచేసేది?

జ. బ్రామా ప్రెస్సు

98. వాహనాలలో బ్రేకులు సమర్థవంతంగా పనిచేయడానికి ఉపయోగించేది ?

జ. హైడ్రాలిక్ బ్రేకులు

99. పత్తిని నొక్కి బేళ్ళు తయారుచేయడానికి, నూనె గింజల నుంచి నూనె తీయడానికి ఉపయోగించే యంత్రం ఏ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది?

జ. పాస్కల్ సూత్రం

100. నీటిలో మునిగిన వ్యక్తి శరీరంపై కలుగచేపే పీడనం ?

జ. ఊర్ధ్వపీడనం

101. అర్కిమెడిస్ సూత్రం తెల్పండి?

జ. ఏదైనా ఓ వస్తువు ఓ ప్రవాహిలో పూర్తిగా గాని పాక్షికంగాగాని మునిగిన అది కోల్పోయిన బరువు తొలగించిన ప్రవాహి బరువుకు సమానం ?

102. వస్తువు బరువు, ద్రవ్యరాశికి మధ్య సంబంధం ?

జ. బరువు, ద్రవ్యరాశికి అనులోమానుపాతంలో ఉంటుంది

103. ఓ వ్యక్తి వాతావరణ పీడనాన్ని ఎందుకు అనుభవించలేక పోతున్నాడు?

జ. వ్యక్తి శరీరంలోని పీడనం, వాతావరణంలోని పీడనం సమానంగా ఉండటం

104. డైన్/ సెం.మీ2 అనేది దేనికి ప్రమాణం ?

జ. పీడనం

105. బంధించిన వాయువుపై పీడనం పెరిగితే దాని సాంద్రత ?

జ. పెరుగుతుంది

106. సాంకేతికంగా బాయిల్ సూత్రం ?

జ. $P_1V_1 = P_2 V_2$

107. ఒకే ప్రమాణం కలిగిన భౌతిక రాశుల జత ?

జ. బలం, ఒత్తిడి

108. తుఫాన్ గాలికి రేకుల కప్పులు ఎగిరిపోవడాన్ని వివరించే సూత్రం ?

జ. బెర్నోలి సూత్రం

109. నీటిలో మునిగిన వస్తువు బరువు కోల్పోయినట్లు అనిపించడానికి కారణం ?

జ. ఊర్ధ్వబలం పనిచేయడం

110. ఓ రాయి బరువు గాలిలో 15 గ్రాములు, నీటిలో 12 గ్రాములు అయినా దాని సాపేక్ష సాంద్రత ?

జ. $\frac{W_1}{W_1 - W_2} = \frac{15}{15-12} = \frac{\cancel{15}^{5}}{3} = 5$

111. ఓ వస్తువు బరువు గాలిలో 20 గ్రాములు, నీటిలో 10 గ్రాములు, ద్రవంలో 12 గ్రాములు అయినా ద్రవ సాపేక్ష సాంద్రత

జ. $\frac{W_1 - W_2}{W_1 - W_2} = \frac{20-20}{20-10} = \frac{8}{10} = 0.8$

112. ద్రవాలకు, వాయు పదార్థాలకు ముఖ్య బేధం ?

జ. ద్రవాలకు ఉపరితలం ఉంటుంది, వాయువులకు ఉపరితలం ఉండదు.

113. బంగారం స్వచ్ఛతను ఏ సూత్రం ద్వారా కనుగొనొచ్చు?

జ. ఆర్కిమెడిస్

114. ఓ ఇనుప గోళం బరువు గాలిలో 20 గ్రా. దాని సాంద్రత 8 గ్రా/ ఘ. సెం.మీ అయిన నీటిలో దాని బరువు?

జ. 17.5 గ్రా.భా.

115. ద్రవాల సాపేక్ష సాంద్రతకు సూత్రం ?

జ. ద్రవంలో వస్తువు కోల్పోయిన బరువు/ నీటిలో వస్తువు కోల్పోయిన బరువు

$\frac{W_1 - W_3}{W_1 - W_2}$

116. విమానాలలో ఎత్తు కొలవడానికి ఉపయోగించే పరికరం ?

జ. అల్టిమీటర్

117. బాయిల్ సూత్రంలో స్థిరంగా ఉండేది ?

జ. ఉష్ణోగ్రత

118. వాతావరణ పీడనాన్ని కనుగొనడానికి ఏ భారమితిలో వెర్నియర్‌స్కేలు ఉంటుంది

జ. పార్టిన్ భారమితి

119. ప్రామాణిక భారమితిగా ఉపయోగించేది ?

జ. ఫార్టిన్ భారమితి

120. గ్రాఫ్ పేపర్‌లో వాతావరణ పీడనాన్ని X- అక్షంమీద, సముద్రమట్టం నుంచి ఎత్తును Y-అక్షంమీద గ్రాఫ్ గీచిన గమనించేది ?

జ. ఎత్తు ఎక్కువయ్యే కొద్ది పీడనం తగ్గుతుంది

121. అల్టీమీటర్‌లో స్కేలును ఏ విధంగా క్రమాంకనం చేస్తారు?

జ. మీటర్లలో

122. వాతావరణ పీడనం తెలియజేసే ముఖ్యమైన అంశం ?

జ. శీతోష్ణస్థితి

123. ఓ ప్రదేశంలోని వాతావరణ పీడనం ఆధారపడే అంశాలు ?

జ. ఉష్ణోగ్రత, తేమ

124. తడిగాలి సాంద్రత, పొడిగాలి సాంద్రత కంటే ?

జ. తక్కువ

125. ఓ స్థిర ఉష్ణోగ్రత వద్ద నియమిత ద్రవ్యరాశి కల్గిన వాయువు పీడనానికి, ఘన పరిమాణానికి మధ్య సంబంధాన్ని తెలియజేసేది?

జ. రాబర్ట్ బోయిల్ నియమం

126. బోయిల్ నియమం ప్రకారం వాయువు పీడనం, ఘనపరిమాణానికి మధ్య సంబంధం ?

జ. $P \propto 1/V$ విలోమానుపాతం

127. ఏదైనా ఓ వస్తువు ఉపరితలానికి సమాంతరంగా గాలి వీచిన తలంపై పీడనం కింది పీడనం కంటే తక్కువ అని సూచించే నియమం ?

జ. బెర్నౌలీ సూత్రం

128. విమానాలు గాలిలో ఎగిరేటప్పుడు భూమ్యాకర్షణ శక్తిని అధికమించుటలో ఇమిడిఉన్న సూత్రం?

జ. బెర్నౌలీ సూత్రం

129. విమానాల రెక్కల వైశాల్యం ఎక్కువ ఉండడం వల్ల లాభమేంటి ?

జ. రెక్కలపై పనిచేసే ఊర్ధ్వబలం విమాన బరువుకన్నా ఎక్కువ

130. $P_2 > P_1$ $(P_2 - P_1)$ అనేది దేనిని సూచింస్తుంది

జ. బెర్నౌలీ సూత్రం ప్రకారం విమానం రెక్కల పైభాగం పీడనం (P_1) తక్కువ అడుగుతలం మీద పీడనం (P_2) ఎక్కువ అని తెలుపుతుంది.

131. వాతావరణ పీడనం ఏ రాశి ?

జ. అదిశరాశి

132. ద్రవాల విశిష్ట సాంద్రతను కొలవడానికి ఉపయోగించే పరికరం ?

జ. హైడ్రోమీటర్

133. ద్రవ గురుత్వ మాపకం (హైడ్రోమీటర్) పనిచేసే సూత్రం ?

జ. ప్లవన సూత్రం

134. వేర్వేరు ద్రవాల్లో వేర్వేరు లోతుల్లో మునిగేది ?

జ. సాధారణ హైడ్రోమీటర్

135. ద్రవం ఏదైనా ఒకే లోతులో మునిగేది?

జ. నికల్‌సన్స్ హైడ్రోమీటర్

136. బ్రామా ప్రెస్‌లో 10 కి.గ్రా బలం 5 సెం.మీ^{2} వైశాల్యం ఉన్న ముషలకంపై కలుగజేసినపుడు 50 సెం.మీ^{2} మధ్యచ్ఛేద వైశాల్యం ఉన్న ముషలకం పైకి కలుగ చేసిన ఒత్తిడి ఎంత?

జ. 2 గ్రా.భా/ సెం.మీ^{2}

$p = \frac{w}{A} = \frac{10}{5}$ =2 గ్రా.భా/ సెం.మీ^{2}

2వ ముషలకంపై ఒత్తిడి $T = P \times A = 2 \times 50 = 100$ కి.గ్రా.భా

137. స్కేటింగ్ ఆట ఆడుటలో ఇమిడి ఉన్న సూత్రం ?

జ. పీడనం ఎక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గడం